ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ | సంపుటి: 19 సంచిక : 64 | గురువారం 06, నవంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# రహదారులు.. రక్తపుటేరులు

**గత తొమ్మిది నెలల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 7,333 రోడ్డు ప్రమాదాలు**

702 మంది మృత్యువాత.. క్షతగాత్రులు 8,118 మంది..
సగటున ప్రతీ కిలోమీటరుకో ప్రమాదం
అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్
ప్రధాన కారణాలుగా గుర్తించిన రాష్ట్ర రోడ్డు భద్రత అధికారులు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జాతీయ రహదారులు డేంజర్ బెల్స్ మోగిస్తున్నాయి. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిర్మితమైన విశాలమైన రోడ్లు ఉన్న చోట అతివేగం.. హైవేలలో ఇరుకైన ప్రాంతాలు.. ప్రమాదకరమైన మలుపులు.. డ్రైవర్ల నిర్లక్ష్యం..

..మిగతా 2లో




# బీఆర్ఎస్ ను కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టిండు..

బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్
తాకట్టు పెట్టారని విమర్శ
బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం
ఉందన్న ముఖ్యమంత్రి
జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ
మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి



02





# చెత్త ఎవరిదో ..

# సత్తా ఎవరిదో తేల్చుకుందాం

'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్...
కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్
సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్
హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత
భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్
పెరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 2023 వరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ప్రగతి నివేదికను విడుదల చేశారు. తెలంగాణ భవన్ లో నివేదికను విడుదల చేసిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డికి ఒక సవాల్ చేశారు. బీఆర్ఎస్ పాలన, కాంగ్రెస్ పాలనపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, సీఎం రేవంత్ టైమ్, ప్లేస్ చెప్తే ఎక్కడికైనా వస్తామని ఛాలెంజ్ చేశారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ రూమ్, గాంధీ భవన్.. ప్లేస్ ఏదైనా సరే రావడానికి రెడీగా ఉన్నామన్నారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేసినా..

..మిగతా 2లో



కాంగ్రెస్ ది విభజనాత్మక

# పాలిటిక్స్

వారి వల్లే ముస్లింలకు గౌరవం
అనేలా సీఎం వ్యాఖ్యలు
20 శాతలం ముస్లింల కోసం 80
శాతం హిందువులపై నిర్లక్ష్యం
మంత్రి పదవులు సైతం
ఎన్నికల లాభం కోసమే
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
రాంచందర్ రావు

02



# కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయండి..

కేటీఆర్‌పై రిటర్నింగ్
అధికారికి ఫిర్యాదు
ఎన్నికల ప్రచారంలో మైనర్లను
వాడుకుంటున్నారని ఆరోపణ
క్రిమినల్ కేసు నమోదు
చేయాలని ఓటరు
షఫీయుద్దీన్ డిమాండ్

02

బండి సంజయ్

# మోడీ గిఫ్ట్

టెన్త్ విద్యార్థులకు కేంద్ర మంత్రి
బండి సంజయ్ నజరానా
"మోడీ గిఫ్ట్" పేరుతో ఎగ్జామ్
ఫీజును చెల్లిస్తానని
ముందుకొచ్చిన కేంద్ర మంత్రి
12 వేల మంది
విద్యార్థులకు ఫీజు మొత్తం
చెల్లించేందుకు అంగీకారం




03

# హుస్సేన్‌సాగర్‌లో దూకి రెండేళ్ల కుమార్తెతో తల్లి ఆత్మహత్య

రెండేళ్ల కుమార్తెతో కలిసి తల్లి
ఆత్మహత్య.. కుటుంబ కలహాలే కారణం
నీరా కేఫ్ సమీపంలో మృతదేహాలు..
పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు
బహదూర్ పురాకు చెందిన
తల్లీకూతుళ్లుగా గుర్తించిన పోలీసులు

03



# రేవంత్ ఆరు గ్యారంటీపై చర్చకు రా..!

ముందు ఆరు గ్యారంటీల అమలుపై
చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్
కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య
తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు
కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం



02

# జమ్మూలో ఉగ్రవాదుల ఏరివేత

కిష్తివాడ్ జిల్లాలో
'ఆపరేషన్ ఛత్రు' ప్రారంభం
భద్రతా బలగాలు,
ఉగ్రవాదుల మధ్య కాల్పులు
జవానుకు గాయాలు..
కొనసాగుతున్న ఆపరేషన్



03

# పోలింగ్ ఏర్పాట్లపై ఫోకస్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో
నేటితో ముగియనున్న
హోమ్ ఓటింగ్
క్రిటికల్ పోలింగ్
స్టేషన్లపై ప్రత్యేక దృష్టి
ప్రత్యేక వ్యూహం సిద్ధం చేస్తున్న
కేంద్ర ఎన్నికల పరిశీలకులు
అభ్యర్థుల వ్యయంపై డేగ కన్ను
ఇప్పటి వరకు
రూ.3.31 కోట్లు సీజ్
22 కోడ్ ఉల్లంఘన
కేసులు నమోదు





తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియలో భాగంగా గురువార సాయంత్రాని కల్లా హోమ్ ఓటింగ్ ప్రక్రియ ముగినున్నందున ఎన్నికల విభాగం అధికారులంతా శుక్రవారం నుంచి 11న జరగనున్న పోలింగ్ ప్రక్రియపై ఫోకస్ చేయనున్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 4 లక్షల 1365 మంది 139 లొకేషన్లలోని పోలింగ్ స్టేషన్లలోని సుమారు 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కును

..మిగతా 3లో

# ఆధారాలు ఉన్నాకా... అనుమతులు ఎందుకు?

కేసీఆర్ అరెస్ట్‌కు గవర్నర్ పర్మిషన్ ఎందుకొచ్చింది
నాడు మిమ్మల్ని ఎవరి అనుమతి తీసుకొని అరెస్ట్ చేశారు
సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ కౌంటర్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

కేసీఆర్ కుటుంబం అవినీతిపై ఆధారాలు ఉన్నాక గవర్నర్ అనుమతి పంచాయితీ ఎందుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యేను అరెస్ట్ చేయడానికి గవర్నర్ అనుమతి కావాలని ఎక్కడుంది? ఈ దేశం, రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యే అరెస్టు కాలేదా? గత బీఆర్ఎస్ పాలనలో మిమ్మల్ని రెండు సార్లు అరెస్టు చేశారు. నాడు కేసీఆర్ ఎవరి అనుమతి తీసుకుని అరెస్టు చేశారని సీఎంను ప్రశ్నించారు. కేటీఆర్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి తీరు

..మిగతా 2లో



# ఆధారాలు ఉన్నాకా... అనుమతులు ఎందుకు?

**మొదటిపేజీ తరువాయి**

ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉందని విమర్శించారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. పార్ములా ఈ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు గవర్నర్ అనుమతి కోరి 2 నెలలైనా స్పందన లేదని నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్టు చేయవద్దని ఏఐసీసీ పెద్దలు చేసిన సూచన మేరకే వారిని అరెస్టు చేయకుండా అబద్ధాలతో టైమ్ పాస్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్‌ను ముందు రిమాండ్ చేయాలని ఆ తర్వాత కోర్టులో చూసుకుంటాయన్నారు.

**50 సార్లు ఢిల్లీ వెళ్ల వచ్చి ఒక్కసారైనా కలిశావా?:**


కేసీఆర్ కుటుంబం అవినీతిని కక్కిస్తామని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన 23 నెలల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని ప్రశ్నిస్తున్నారని రఘునందన్ రావు నిలదీశారు. ఎన్డీఎస్ఏ, పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హడావుడిగా అసెంబ్లీలో పెట్టి ఈ కేసును సీబీఐకి పంపితే దీనిపై కేసీఆర్, హరీశ్ రావు, మాజీ సీఎస్ ఎస్.కే జోష్, స్మితా సబర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారని దాంతో వీరందరిపై సీబీఐ విచారణ ఆపాలని హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. మరో రెండు వారాల్లో ఏజీతో కౌంటర్ వేయాలని చెబితే ఇప్పటి వరకు కౌంటర్ వేయించలేదన్నారు. ఏసీబీ కేసులో అరెస్టు చేయించడం చేతకావడం లేదన్నారు. అరెస్టులు చేస్తే ప్రజలు బీఆర్ఎస్‌పై సింపతి చూపుతారేమోనన్న భయంతో అరెస్టు చేయకుండా బీజేపీని ఎందుకు విమర్శిస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 సార్లు ఢిల్లీకి వెళ్లి వచ్చిన రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబం అవినీతిపై ప్రధానికో, కేంద్ర హోంశాఖ మంత్రికో ఫిర్యాదు చేశారా అని మండిపడ్డారు.

**అజారుద్దీన్‌కు ఏ కోటాలో మంత్రి పదవి ఇచ్చారు?:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేవంత్ రెడ్డి మెడమీద కత్తిలా వేలాడుతోందని అందుకే ఆ భయంతోనే ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెడుతోందని, జై పాలస్తీనా అన్నవారిని తమ వెంట తిప్పుకుంటోందన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్ నాటకాలు ఆడుతోందన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి బీసీ కోటాలో ఇచ్చారా లేక మైనార్టీ కోటాలో ఇచ్చారా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు హడావుడిగా మంత్రి పదవి ఇప్పించుకున్న రేవంత్ రెడ్డికి నిజంగా బీసీకి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ఉంటే మిగతా ఇద్దరు బీసీలకు మంత్రులుగా అవకాశం ఇవ్వాల్సి ఉండేనన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వీణావాణీల బంధం అన్నారు. నోరులేని కిషన్ రెడ్డిపై రోజు తిట్టడం రేవంత్ రెడ్డి స్థాయికి తగదన్నారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకోబోమన్నారు.



# కాంగ్రెస్ ది విభజనాత్మక పాలిటిక్స్



- **వారి వల్లే ముస్లింలకు గౌరవం అనేలా సీఎం వ్యాఖ్యలు**
- **20 శాతలం ముస్లింల కోసం 80 శాతం హిందువులపై నిర్లక్ష్యం**
- **మంత్రి పదవులు సైతం ఎన్నికల లాభం కోసంమే**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

కాంగ్రెస్ విభజనాత్మక పాలిటిక్స్ చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తుష్టీకరణ రాజకీయాల అసలు ముఖాన్ని బట్టబయలు చేశాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ముస్లింలు ఉన్నారన్నా, వారికి గౌరవం దక్కిందన్నా దానికి కారణం కాంగ్రెస్ అని సీఎం చెబుతున్నారని, అసలు కాంగ్రెస్ లేకుంటే ముస్లింలకు దిక్కులేదు అనే వ్యాఖ్యలను సీఎం చేస్తున్నారని ఆయన వివరించారు. మతాల పేరిట కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తోందని దీనిద్వరా మరోసారి స్పష్టమైందని పేర్కొన్నారు. అభివృద్ధి, పాలన, ప్రజాసేవపై చర్చ చేయడానికి బదులుగా, సమాజాన్ని మతం పేరుతో విభజించి రాజకీయ లాభం పొందే ప్రయత్నంగా ఆయన చెప్పుకొచ్చారు. కేవలం 20 శాతం ముస్లింల ఓట్ల కోసం, 80 శాతం హిందువుల భావాలను నిర్లక్ష్యం చేయడం, దీనిని సెక్యులరిజం అని చెప్పడం.. ప్రజలను మోసం చేయడమేనని రాంచందర్ రావు తెలిపారు. మంత్రి పదవులు సైతం ఎన్నికల లాభం కోసం మత ప్రాతిపదికన పంచడం సిగ్గుచేటని రాంచందర్ రావు విమర్శించారు. సమాజాన్ని ఐకమత్యంతో ముందుకు తీసుకెళ్లాల్సిన సమయంలో.., విభజించి రాజకీయ లాభం పొందే ధోరణి కాంగ్రెస్ కు సర్వసాధారణమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ బాధ్యతారహితమైన వ్యాఖ్యలు సమాజంలో విభేదాలు రేపే ప్రమాదంగా ఉందని, ఇవి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని ఫైరయ్యారు. కేసీఆర్, కేటీఆర్ పై పెట్టిన ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు ఏమైందని రాంచందర్ రావు ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని, బీఆర్ఎస్ నాయకులను రక్షించడమే రేవంత్ రెడ్డి బాధ్యతగా పెట్టుకున్నారా? అంటూ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ ను అరెస్ట్ చేయకుండా.., ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు సహా, బీఆర్ఎస్ హయాంలో ఉన్న ముఖ్య అధికారులపై ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని నిలదీశారు. దీని వెనుక ఏదైనా ఒప్పందం దాగి ఉందా? అని అనుమానం వ్యక్తంచేశారు. రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ దోచుకుందని, ఇప్పుడు అదే దారిలో కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు రాష్ట్రాన్ని దోచుకుని, నింద మాత్రం బీజేపీపై మోపుతోందన్నారు. కాళేశ్వరం కేసును ఏడాదిన్నర పాటు సాగదీసి.. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా వ్యవహరించిన రేవంత్ సర్కారు అసలు ఉద్దేశ్యం ఏంటో చెప్పాలన్నారు. ఆనాడు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కాపాడినట్లే.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ ను అనేక కేసుల నుంచి తప్పిస్తోందని రాంచందర్ రావు పేర్కొన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీని బద్నాం చేయాలనే కుట్రలు ఇక సాగబోవన్నారు.

# చెత్త ఎవరిదో .. సత్తా ఎవరిదో తేల్చుకుందాం

**మొదటిపేజీ తరువాయి**

సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డిని గౌరవిస్తానన్నారు. వారి భాషలోనే సమాధానం చెప్పడం తమకూ వచ్చని, కానీ ఆ పద్ధతి సరికాదని కేసీఆర్ చెప్పారన్నారు.

**ఫార్ములా e రేసుపై మరో ఛాలెంజ్**

తనపై ఉన్న ఫార్ములా e రేసు కేసుపై కేటీఆర్ మరో సవాల్ చేశారు. తనపై, రేవంత్ పై కూడా ఏసీబీ కేసులున్నాయన్న ఆయన.. ఎవరు నిజాయితీ పరులో లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే తేలుతుందన్నారు. తాను లై డిటెక్టర్ టెస్టుకి రెడీగా ఉన్నానని, రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన ఛాలెంజ్ ను స్వీకరించా ఈ టెస్టుకు రావాలన్నారు. ఎవరు నిజాయితీ పరుడో, ఎవరు దొంగో ప్రజలు కూడా చూస్తారన్నారు.

**జూబ్లీహిల్స్ కోసం రూ.5328 కోట్ల ఖర్చు**

బీఆర్ఎస్ హయాంలో ప్రజారోగ్యం కోసం జూబ్లీహిల్స్ లో రూ.919 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఒక్క జూబ్లీహిల్స్ లోనే 13 దవాఖానాలు పెట్టామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కోసం రూ.324 కోట్లు ఖర్చు చేశామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.17.3 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, ఇతర నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ. 18 కోట్లు, వీధుల్లో ఎల్ఈడీ లైట్లకు రూ.5 కోట్లు, సీసీ కెమెరాల కోసం రూ.2.7 కోట్లను ఖర్చు చేశామని కేటీఆర్ వివరించారు. అధ్వాన్నంగా ఉన్న విద్యుత్ సరఫరా వ్యవస్థను కూడా మార్చామన్నారు. హైదరాబాద్ ను కేసీఆర్ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ ఐలాండ్ గా తీర్చిదిద్దిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాలో భాగంగా జూబ్లీహిల్స్ లో రూ.455 కోట్ల వ్యయంతో 10 సబ్ స్టేషన్లు, నాయీ బ్రాహ్మణులు, రజకులు, సెలూన్లకు, లాండ్రీ షాపులు, దళితులు, గిరిజనులకు ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు రూ.50 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. అలాగే రూ.180 కోట్ల వ్యయంతో ఇంటింటికీ తాగునీరు అందించామన్నారు. వీటిలో 15 వేల ఉచిత నల్లా కనెక్షన్లకు రూ.30 కోట్లు, బోరబండ వాటర్ రిజర్వాయర్ కు రూ.150 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూ.75 కోట్ల నిధులను



ఖర్చు చేశామన్నారు. ఎస్ఎన్డీపీ, ఇతరత్రా పనులకు ఈ నిధులను ఖర్చు చేసినట్లు తెలిపారు. కానీ.. ఆ పనులు ప్రారంభించేలోగానే ప్రభుత్వం మారిందన్నారు. పార్కుల సుందరీకరణకు రూ.20 కోట్లు, విపత్తు నిర్వహణ పనులకు రూ.4.45 కోట్లు, గులకపూర్ కాల్వ, ఎర్రకుంట చెరువు అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్లు నిధులు విడుదల చేశామన్నారు. పదేళ్లలో జూబ్లీహిల్స్ రోడ్ల పనుల కోసం బీఆర్ఎస్ సర్కార్ రూ.2463 కోట్ల నిధులను ఖర్చు చేసిందని ప్రగతి నివేదికలో వెల్లడించారు. మొత్తంగా నియోజకవర్గంలో ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం రూ.5328 కోట్ల నిధులను ఖర్చు చేశామని కేటీఆర్ తెలిపారు.

# కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయండి..

- **కేటీఆర్‌పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు**
- **ఎన్నికల ప్రచారంలో మైనర్లను వాడుకుంటున్నారని ఆరోపణ**
- **క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఓటరు షఫీయుద్దీన్ డిమాండ్**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు అందింది. ఎన్నికల ప్రచారంలో మైనర్లను వాడుకుంటున్నారని ఆరోపిస్తూ, ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని షఫీయుద్దీన్ అనే ఓటరు తన ఫిర్యాదులో కోరారు. ఎన్నికల నియమావళిని కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని, పిల్లలను ప్రచారంలో భాగం చేయడం చట్టవిరుద్ధమని ఫిర్యాదుదారుడు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కేటీఆర్ ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా వివాదాస్పదమయ్యాయి. 'ఓటుకు రూ.5 వేలు తీసుకోండి, బీఆర్ఎస్‌కే ఓటేయండి' అని ఆయన మాట్లాడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేలా ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, కాంగ్రెస్ నేతలే తనపై కుట్ర చేస్తున్నారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కోసం కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆయన ప్రత్యారోపణలు చేస్తున్నారు. ఈ పరస్పర ఆరోపణలు, ఫిర్యాదులతో ఉపఎన్నిక వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

# రేవంత్ ఆరు గ్యారంటీపై చర్చకు రా..!

- **ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్**
- **కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య**
- **తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు**
- **కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం**
- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.



# రహదారులు.. రక్తపుటేరులు

**మొదటిపేజీ తరువాయి**

ఇతరత్రా కారణాలు వెరసి ప్రమాదం జరిగితే పెద్ద సంఖ్యలో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇటీవల రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతోంది. రాష్ట్ర పరిధిలోని జాతీయ, రాష్ట్ర రహదారుల్లో కొన్నిసార్లు నెత్తురు పారుతోంది. తాజాగా హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారిపై మీర్జాగూడలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం..అతడి ప్రాణాలతోపాటు మరో 18 మందిని ప్రాణాలు తీసింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర రహదారుల్లోనూ ప్రమాదాలు పెరిగాయి.

**జనవరి నుంచి సెప్టెంబర్ వరకు..**

ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు తొమ్మిది నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 7,333 రోడ్డు ప్రమాదాలు జరగగా, 2,702 మంది ప్రాణాలు కోల్పోయారు. 8,118 మంది క్షతగాత్రులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 6,417 కిలోమీటర్ల పొడవున జాతీయ, రాష్ట్ర రహదారులు ఉన్నాయి. అయితే ప్రతీ కిలోమీటర్‌కు సగటున ఒక్కో రోడ్డు ప్రమాదం జరుగుతున్నట్టు రాష్ట్ర పోలీస్ శాఖలోని రోడ్డు భద్రతా విభాగ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జాతీయ రహదారులపై ఇరుకైన మలుపులు, ధ్వంసమైన రోడ్లు ఇలా ప్రమాదాలకు అనేక అంశాలు కారణమవుతున్నాయి. వీటికి తోడు డ్రైవర్ల నిర్లక్ష్యం ఎదుటి వారికి యమపాశమవుతోంది. జాతీయ రహదారులపై వెళ్లే భారీ వాహనాల డ్రైవర్లు సైతం కనీస రోడ్డు భద్రత నియమాలు పాటించని పరిస్థితులు ఉంటున్నాయి. హైవేలపై ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్, సిగ్నల్ జంపింగ్‌తోపాటు కొన్నిచోట్ల సైన్‌బోర్డులు, స్టాపేజ్ సిగ్నళ్లు, సైడ్ రెయిలింగ్స్ సరిగ్గా లేకపోవడమూ ప్రమాదాలకు కారణంగా రోడ్డు భద్రత నిపుణులు పేర్కొంటున్నారు.



**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

రాష్ట్రంలో ఏటా వివిధ సంఘటనల్లో హత్యలకు గురయ్యేవారి సంఖ్య కన్నా పదిరెట్లు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య ఉంటోంది. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు రోడ్డు ప్రమాదాల నియంత్రణ అత్యంత ప్రాధాన్యమైన అంశం. ఏదో ఒక వాహన డ్రైవర్ చేసే తప్పుకు ఎంతోమంది అమాయకుల జీవితాలు బలవుతున్నాయి. అందుకే రోడ్డు ప్రమాదాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యత అంశంగా పోలీస్‌శాఖ భావిస్తోంది. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కలిపించేందుకు 'అరైవ్.. అలైవ్'పేరిట రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం వచ్చే డిసెంబర్ నెలలో 15 రోజులపాటు నిర్వహించనున్నాం.

**- డీజీపీ శివధర్‌రెడ్డి**

# బీఆర్‌ఎస్ ను కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టిండు..

- **బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ తాకట్టు పెట్టారని విమర్శ**
- **బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి**
- **జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి ఎన్నడో తాకట్టు పెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ ఆయనను జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నవీన్ యాదవ్ గెలుపునకు తాను కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని బీజేపీకి అవయవ దానం చేసిందని సెటైర్లు వేశారు. మోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ ప్రమాదకరమని ఫైర్ అయ్యారు. పొరపాటున కారు గుర్తుకే ఓటేస్తే అది కమలం గుర్తుకు వేసినట్లేనని కామెంట్ చేశారు. మైనార్టీలను మభ్య పెట్టేందుకు పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈకార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి అప్పగించి 3 నెలులు గడుస్తోందని అన్నారు. ఇక ఫార్ములా ఈకార్ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు లేఖ రాస్తే ఇప్పటి వరకు రెస్పాన్స్ లేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే కేటీఆర్‌పై విచారణకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదో చెప్పాలని రెండు పార్టీలను ప్రశ్నించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌ని ఈడీ విచారించిందని.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందనే విషయాన్ని.. స్వయంగా కేసీఆర్ బిడ్డే బయటపెట్టిందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారంటూ రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు గుప్పించారు.

# బండి సంజయ్ మోడీ గిఫ్ట్

- టెన్త్ విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ నజరానా
- "మోడీ గిఫ్ట్" పేరుతో ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ముందుకొచ్చిన కేంద్ర మంత్రి
- 12 వేల మంది విద్యార్థులకు ఫీజు మొత్తం చెల్లించేందుకు అంగీకారం

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ శుభవార్త. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి "మోడీ గిఫ్ట్" పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోడీ కిట్స్' పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

# పోలింగ్ ఏర్పాట్లపై ఫోకస్

మొదటిపేజీ తరువాయి

వినియోగించుకోనున్నారు. ఇందుకు పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఎప్పటికపుడు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. దేశంలో ఎక్కడ ఏ ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తగ్గుతుండటాన్ని భారత ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుని, ప్రస్తుతం బీహార్ తో పాటు దేశ వ్యాప్తంగా ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపునకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు బస్తీలు, కాలనీలు, విద్య సంస్థల్లో ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా జిల్లా ఎలక్షన్ వింగ్ ఒక వైపు ఎన్నికల విధులు నిర్వహిస్తూనే మరో వైపు ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 65 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద చేపట్టనున్న బందోబస్తు, మైక్రో అబ్జర్వర్ల విధి నిర్వహణ, పోలింగ్ ఏర్పాట్లపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో పాటు మౌలిక వసతులైన విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు వంటివి ఖచ్చితంగా ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీనియర్ సిటిజన్లు, వికలాంగులు లోపలికి వచ్చేలా ర్యాంప్ ను ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పోలింగ్ స్టేషన్లలోని ఏర్పాట్లపై త్వరలో జిల్లా ఎన్నికల అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిసింది. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద సీసీ కెమెరాలతో పాటు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసే దిశగా కేంద్ర ఎన్నికల సాధారణ, పోలీస్ పరిశీలకులు వ్యూహం సిద్దం చేసుకున్నట్లు తెలిసింది. దీనికి తోడు క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ ల నిఘాను మరింత ముమ్మరం చేయనున్నారు. ఈ బై ఎలక్షన్ షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో నగదు, మద్యం, విలువైన వస్తుల పంపిణీ వంటి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలపై ఫోకస్ పెట్టిన 45 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ లు, మరో 45 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ లు, మరో నాలుగు వీడియో సర్వైలెన్స్ టీమ్ లు, రెండు వీడియో వ్యూహింగ్ టీమ్ లు, నాలుగు అకౌంటింగ్ టీమ్ లు తనిఖీలను ముమ్మరం చేయనున్నట్లు తెలిసింది.




**ఇప్పటి వరకు జరిపిన సీజింగ్ ల వివరాలు**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు ఇతర రాష్ట్రాల్లోని మరో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికకు షెడ్యూల్ వచ్చిన సెప్టెంబర్ 30వ తేదీన షెడ్యూల్ జారీ అయిన నాటి నుంచి ఈ నెల నాలుగో తేదీ వరకు ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టీ, పోలీసు బృందాలతో పాటు ఎక్సైజ్ అధికారులు సుమారు రూ. 3 కోట్ల 31 లక్షల 7 వేల 990 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల విభాగం అధికారులు వెల్లడి,చారు. అలాగే ఇప్పటి వరకు సుమారు 127. 455 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు, దీని విలువ దాదాపు రూ. 4 లక్షల 49 వేల 638 వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.అలాగే మరో రూ. లక్ష 47 వేల 600 విలువైన 0.624 గ్రాముల గంజాయి, 0.011 గ్రాముల ఎండీఎంఏ ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. దీనికి తోడు ఇప్పటి వరకు 22 ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన కేసులు కూడా నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

**నేటి నుంచి ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం**

ఉప ఎన్నికలు జరుగుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంతో పాటు జమ్మూ కాశ్మీర్ లోని బుడ్ గావ్, నాగ్రోట, రాజస్థాన్ లోని ఆంట, ఝార్కండ్ లోని ఘట్ సిల, పంజాబ్ లోని తన్ తరన్ , మిజోరం లోని డంపా, ఓడిశ్శా లోని నౌపాడా అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు బీహార్ లో కూడా గురువారం 6వ తేదీ నుంచి ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం విధిస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నిషేధం పోలింగ్ జరగనున్నఈ నెల 11వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటల వరకు అమల్లో ఉంటుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నిషేధాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే ప్రజాప్రతినిధుల చట్టం 1951 సెక్షన్ 126 ప్రకారం జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# జమ్మూలో ఉగ్రవాదుల ఏరివేత

- కిష్తివాడ్ జిల్లాలో 'ఆపరేషన్ ఛత్రు' ప్రారంభం
- భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు
- జవానుకు గాయాలు.. కొనసాగుతున్న ఆపరేషన్

న్యూఢిల్లీ, ప్రజాస్వరం :




జమ్మూ కాశ్మీర్‌లోని కిష్తివాడ్ జిల్లాలో ఉగ్రవాదుల ఉనికి గురించి అందిన ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు, భద్రతా బలగాలు బుధవారం తెల్లవారుజామున 'ఆపరేషన్ ఛత్రు'ను ప్రారంభించాయి. కిష్తివాడ్‌లోని మారుమూల ఛత్రు ప్రాంతంలో భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో రెండు నుంచి ముగ్గురు ఉగ్రవాదులు దాక్కున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఉగ్రవాద బృందం గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో చురుకుగా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. తెల్లవారుజామున సంయుక్త బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించగానే, ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు మొదలయ్యాయి. సైన్యంలోని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించింది. 'ఇంటెలిజెన్స్ ఆధారిత ఆపరేషన్‌లో, ఛత్రు ప్రాంతంలో ఉగ్రవాదులను గుర్తించిన భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది' అని ఆర్మీ తెలిపింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పారాట్రూపర్ గాయపడగా, మెరుగైన చికిత్స కోసం అతడిని తక్షణమే ఉధంపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. కిష్తివాడ్ జిల్లా గత ఏడు నెలల్లో ఆరు ఎన్‌కౌంటర్‌లను చూసింది. ఈ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అణచివేయడానికి భద్రతా బలగాలు తమ వేటను ముమ్మరం చేశాయి. ఛత్రు ప్రాంతం కొండ ప్రాంతాలలో ఉండటం వలన, ఉగ్రవాదుల కదలికలను ట్రాక్ చేయడానికి డ్రోన్లు, ఏరియల్ నిఘా వంటి అధునాతన పద్ధతులను భద్రతా బలగాలు ఉపయోగిస్తున్నాయి.

## సీఐ వేధింపులకు కానిస్టేబుల్
# ఆత్మహత్యాయత్నం..!

- కొత్తగూడెం ఎక్సైజ్ సీఐపై బాధితురాలి కుటుంబం ఆరోపణలు
- ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన బాధితురాలి కుటుంబం
- మద్దతు తెలిపిన మిగతా కానిస్టేబుళ్లు, ఎస్ఐ

కొత్తగూడెం నవంబర్ 05(ప్రజాస్వరం):




ఎక్సైజ్ సీఐ వేధింపులు తట్టుకోలేక ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం చేయడం సంచలనం సృష్టించింది. అయితే, కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. సీఐ వేధింపులే తన ఆత్మహత్యాయత్నానికి కారణమని, కుటుంబ సభ్యులతో కలిసి ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగింది. ఈ ఆందోళనకు సదరు ఎక్సైజ్ స్టేషన్ లోని మిగతా కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐ కూడా మద్దతు తెలపడం గమనార్హం. ఈ సీఐ వేధిస్తున్నారంటూ గతంలో ఓ ఎస్ఐ కూడా ఇదే విధంగా ఆత్మహత్యాయత్నం చేశారని స్టేషన్ సిబ్బంది చెబుతున్నారు. అయితే, కానిస్టేబుల్ ఆరోపణలను మహిళా సీఐ తోసిపుచ్చారు. కానిస్టేబుల్ ఆందోళనంతా ఓ డ్రామా అని కొట్టిపారేశారు. తనపై తిరగబడిన వారందరి పేర్లు రాసి తాను ఆత్మహత్య చేసుకుంటానని సీఐ బెదిరింపులకు దిగారు. కాగా, బాధిత మహిళా కానిస్టేబుల్ తో పాటు మిగతా సిబ్బంది అంతా కలిసి వెళ్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు సీఐపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. స్టేషన్ సిబ్బంది మధ్య గొడవలు పెట్టి సీఐ వేధింపులకు పాల్పడుతోందని, సీఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు.

## హుస్సేన్‌సాగర్‌లో దూకి రెండేళ్ల
# కుమార్తెతో తల్లి ఆత్మహత్య

- రెండేళ్ల కుమార్తెతో కలిసి తల్లి ఆత్మహత్య.. కుటుంబ కలహాలే కారణం
- నీరా కేఫ్ సమీపంలో మృతదేహాలు.. పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు
- బహదూర్ పురాకు చెందిన తల్లీకూతుళ్లుగా గుర్తించిన పోలీసులు

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :



హైదరాబాద్ లోని బహదూర్ పురాకు చెందిన ఓ మహిళ తన రెండేళ్ల కుమార్తెతో కలిసి హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్య చేసుకుంది. నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ సమీపంలో నీటిలో తేలుతున్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని వెలికితీసి మార్చురికి తరలించారు. మహిళ వివరాల కోసం లేక్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మిస్సింగ్ కేసు ఆధారంగా ఆత్మహత్యకు పాల్పడింది కీర్తిక అగర్వాల్ గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..
చార్టెడ్ అకౌంటెంట్ అయిన కీర్తికకు పాత బస్తీకి చెందిన వ్యాపారవేత్త పృథ్విలాల్ తో వివాహం జరిగింది. ఈ దంపతులకు రెండేళ్ల కూతురు బియ్యారా ఉంది. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కీర్తిక తన కుమార్తెతో కలిసి బహదూర్ పురాలోని పుట్టింటికి చేరుకుంది. ఏడాదిన్నరగా తల్లిదండ్రులతోనే ఉంటోంది. ఈ క్రమంలోనే సోమవారం కుమార్తెతో కలిసి కీర్తిక హుస్సేన్ సాగర్ లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం నుంచి తమ కూతురు, మనవరాలు కనిపించడం లేదని కీర్తిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుస్సేన్ సాగర్ లో గుర్తుతెలియని మహిళ మృతదేహం దొరకడంతో కీర్తిక తల్లిదండ్రులకు సమాచారం అందించగా.. మార్చురీలో ఉన్న మృతదేహాన్ని కీర్తికదేనని వారు గుర్తించారు. కీర్తిక కూతురు కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. మంగళవారం నాడు పాప మృతదేహం హుస్సేన్ సాగర్ లో గుర్తించామని పోలీసులు తెలిపారు.

# హైదరాబాద్ లో విషాదం.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడు

- పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య
- మల్కాజ్‌గిరిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి ఆత్మహత్య
- కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన
- పోలీసుల ప్రవర్తనతోనే మనస్తాపం చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ

హైదరాబాద్ నవంబర్ 05(ప్రజాస్వరం):



మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఓ వ్యక్తి, పోలీసులు వ్యవహరించిన తీరుతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీస్ స్టేషన్ ఎదుటే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే, దమ్మాయిగూడకు చెందిన సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే వ్యక్తిని మల్కాజ్‌గిరి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. అతనికి నిర్వహించిన పరీక్షల్లో బ్రీత్ ఎనలైజర్ రీడింగ్ 120గా నమోదైంది. అయితే, పోలీసులు వ్యవహరించిన తీరుతో మీన్ రెడ్డి తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో, అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుటకు చేరుకున్న మీన్ రెడ్డి, తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు, పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ ఘటనపై మీన్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ప్రవర్తన కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## బీజేపీ ఎంపీ ఇంటిని ముట్టడించిన బీఆర్ఎస్..
# జోగు రామన్న అరెస్ట్‌తో ఉద్రిక్తత

- పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలపై బీఆర్ఎస్ నిరసన
- తేమ పేరిట కొనుగోళ్లు నిరాకరించడంపై నేతల ఆగ్రహం
- ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనాలని డిమాండ్

హైదరాబాద్, ప్రజాస్వరం



పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఈ విధానాలను నిరసిస్తూ ఆ పార్టీ నేతలు బీజేపీ ఎంపీ నగేశ్ ఇంటిని ముట్టడించారు. ఈ నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ నగేశ్ నివాసం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సీసీఐ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనకారులను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా, బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం మాజీ మంత్రితో పాటు ఇతర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. తేమ పేరు చెప్పి పత్తి కొనుగోళ్లను సీసీఐ నిరాకరిస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తోందని మండిపడ్డారు. తేమతో సంబంధం లేకుండా పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలతో రైతులు నష్టపోయారని, ఈ సమయంలో సీసీఐ పరిమితులు విధించడం సరికాదని అన్నారు. ఎకరాకు 7 క్వింటాళ్లు కాకుండా, 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తిపై సుంకం తగ్గించి, దేశీయ రైతులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని జోగు రామన్న ఆరోపించారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సలు మాత్రమే అందించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్

**నార్సింగి, నవంబర్ 05 (ప్రజా స్వరం) :**

ఆర్.ఎమ్.పీ వైద్యులు ల్యాబ్ నిర్వహణ, వార్డులు ఏర్పాటు చేసి చికిత్స ఇవ్వడం, మెడికల్ షాప్ నిర్వహించడం చేయకూడదని, ప్రాథమిక చికిత్స మాత్రమే అందివ్వాలని లేదా చట్ట రీత్యా చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రామ్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రామ్ తన కార్యాలయంలో నార్సింగి మండల విలేకరులతో మాట్లాడుతూ ఆర్.ఎమ్.పీ / పీ.ఎమ్.పీ లకు అలాగే ప్రజలకు పలు సూచనలు చేశారు. ఆర్.ఎమ్.పీ / పీ.ఎమ్.పీ లు వైద్యానికి పూర్తి అర్హత కలిగిన వైద్యులు కారని, వారు ప్రాథమిక చికిత్స కేంద్రం పెట్టుకోవాలని, ఆసుపత్రి / క్లినిక్ పెట్టుకోకూడదని అన్నారు. రోగులకు నాణ్యమైన చికిత్సను అందివ్వాలని, అత్యధిక మోతాదు గల యాంటీబయాటిక్ లను వాడ కూడదని, వాటి వల్ల మూత్రపిండాలు, గుండె, మెదడు దెబ్బతినే ప్రమాదముందని, రోగి బరువును బట్టి మోతాదు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. వారు ప్రాథమిక చికిత్స మాత్రమే అందివ్వాలని, స్వంతంగా యాంటీబయాటిక్ లు ఇచ్చి వైద్యం చేయడం ప్రమాదమని, అనర్ధాలకు దారి తీస్తుందని అన్నారు. రోగులకు దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, లేదా వ్యాధిని బట్టి జిల్లా ఆసుపత్రి కి పంపాలని అన్నారు. అర్హత లేని వారు వైద్యం చేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ (సీ.ఈ.ఏ), ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నోసిస్ యాక్ట్ (పీ.సీ.పీ.ఎన్.డీ.టీ) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీ.ఈ.ఏ, పీ.సీ.పీ.ఎన్.డీ.టీ కమిటీ కి కలెక్టర్ చైర్ పెర్సన్





కాగా, జడ్జీ, ఎస్పీ, డీ.ఎమ్.హెచ్.ఓ ఆధీనంలో పని చేస్తుందని తెలిపారు. జిల్లా లో కొందరు అర్హత లేకుండా క్లినిక్, వార్డులు, ల్యాబ్, మెడికల్ షాపులు నిర్వహిస్తూ, అధిక మోతాదులో యాంటీబయాటిక్స్ ఇవ్వడం, ప్రసవాలు చేయడం, మంచాలు ఏర్పాటు చేసుకుని వైద్యం చేయడం మొదలయిన వైద్యం అందిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అలా వైద్యం నిర్వహిస్తున్న వారి వివరాలను డివిజన్, మండల ప్రకారం సబ్ డివిజనల్ అథారిటీ ద్వారా సేకరించమని, వారికి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. నోటీసులకు సరైన జవాబు ఇవ్వకపోతే సీజ్ చేయడం తో పాటు వారి పై సంభందిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మండల, డివిజన్, జిల్లా స్థాయి లో అన్ని రకాల ఆధునిక వసతులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా మెడికల్ కళాశాల లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం అందివ్వడానికి ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, దూరం అనిపించినా గాని అక్కడ అత్యున్నత అర్హత అనుభవం కలిగిన వైద్యులు అందుబాటులో ఉంటారని వ్యాధి నిర్ధారణ కోసం సరైన పరీక్షలు జరిపి అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. అనర్హులైన వారి వద్ద చికిత్స పొందితే అనర్థాలు సంభవిస్తాయి అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ చికిత్స పొందాలని, రోగ నిర్ధారణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణా డయాగ్నొస్టిక్ సెంటర్ లో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారని ప్రజలు సద్వినియోగ పరుచు కోవాలని కోరారు. ఆర్.ఎమ్.పీ, పీ.ఎమ్.పీ లు ప్రాథమిక చికిత్స మాత్రమే అందివ్వాలని లేదా కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రామ్ హెచ్చరించారు.



# లోన్, బెట్టింగ్ యాప్‌లను నమ్మొద్దు

- **ఎస్సై బాలరాజు**

**రామయంపేట, 05 ( ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రజలు సైబర్ నేరగాళ్ళు, లోన్ యాప్, బెట్టింగ్ యాప్లను నమ్మవద్దని ఎస్సై బాలరాజ్ అన్నారు. బెట్టింగ్ యాప్, లోన్ యాప్ల బారిన పడి ప్రజలు తమ జీవితాలను నాశనం చేసుకోవదన్నారు. ఆన్లైన్ మోసాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించినప్పటికీ ప్రజలు ఆన్లైన్ మోసాల బారిన పడుతున్నారన్నారు. లోన్ యాప్ల వల్ల నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

# విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలు



**దౌల్తాబాద్ నవంబర్ 5 (ప్రజాస్వరం) :**

విద్యుత్ షాక్ సంభవించి రైతు కు తీవ్రంగా సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...సిద్దిపేట జిల్లా లోని దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్లస్వామి గౌడ్ (45), బాలకృష్ణ పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బుధవారం రైతు స్వామి గౌడ్ కి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. సమీపంలో ఉన్న తోటి రైతులు విషయం గుర్తించి వెంటనే 108 వాహనానికి సమాచారాన్ని అందించగా సమాచారం అందుకున్న వెంటనే దౌల్తాబాద్ 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ దేవేందర్, పైలట్ రాజలింగు.నర్సింలు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం గాయాలు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ సదుపాయాల వద్ద జాగ్రత్తలు తప్పనిసరిని గ్రామస్తులు, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూన్నారు. “ఎవరైనా ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, బోర్లు వద్ద పనులు చేసే సమయంలో ముందుగా విద్యుత్ సరఫరా నిలిపివేయించుకోవాలి. నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీయకుండా జాగ్రత్తగా ఉండాలి” అన్నారు.

# పాండురంగ విఠలేశ్వర ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు

**మాసాయిపేట, నవంబర్ 6(ప్రజాస్వరం) :**

శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహస్ర దీపాలు వెలిగించి స్వామివారికి పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయంలో కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి హరిరంజన్ శర్మ తెలిపారు



# రోడ్లకు తక్షణమే మరమ్మతులు చర్యలు

- **పాడైన రోడ్లతో నిత్యం నరకయాతన**
- **తాండూరు నుంచి పెద్దేముల్ రోడ్డు బాగు చేయాలి**
- **రోడ్డు మరమ్మతుల కోసం ఆందోళన చేపట్టిన యువకులు**

**పెద్దేముల్, నవంబర్ 05(ప్రజాస్వరం):**

పాడైపోయిన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని పలువురు యువకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో తాండూరు సంగారెడ్డి రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. తాండూరు నుంచి సంగారెడ్డి వరకు గల రోడ్డు అస్తవ్యస్తంగా తయారయ్యిందని తెలిపారు. తాండూరు నుంచి పెద్దేముల్ వెళ్లేందుకు రోడ్డుపై నరక యాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాడైన రోడ్లతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పాలకులు పట్టించుకోవాలని కోరారు. తక్షణమే రోడ్లకు మరమ్మతులు వాహన దారుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. రోడ్డు మరమ్మతులు చేయకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యువకులు, నాయకులు, కులసంఘ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వడం ఎంతో గర్వకారణం

- **లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందం అమూల్యం**
- **ఐటి శాఖ మంత్రి వర్యులు, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**
- **మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ ఫేజ్–1, ఫేజ్–2**
- **లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ**

**రంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 5(ప్రజాస్వరం):** మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖల్ ఫేజ్-1 మరియు ఫేజ్-2 లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి వర్యులు, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వడం ఎంతో గర్వకారణం. లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందం అమూల్యం. మహేశ్వరం నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగడానికి కేఎల్ఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు అభినందనలు తెలిపారు. కేఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి యే కాంగ్రెస్ పార్టీ అసలు లక్ష్యం పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ మన ప్రజల కోసం సమయం కేటాయించి, ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులూ, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## శివ నామస్మరణతో మారుమోగిన మరకత శివాలయం



**శంకర్‌పల్లి నవంబర్ 05(ప్రజాస్వరం):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన కోరిన కోరికలు తీర్చే మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం గం. 2 నుంచి స్వామి వారికి భక్తులు అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. శివ నామ స్మరణతో ఆలయం మార్మోగింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ నిర్వాహకులు అభిషేకాలు రద్దుచేసి, భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ఆవరణలో గల క్షేత్ర పాలకుడు కాల భైరవుడి ముందు గల కోర్కెలు తీర్చే రాయి వద్ద కూడా రాయిని ముట్టుకోవడానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. శివలింగాన్ని సుమారు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్ గౌడ్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సమరం రెడ్డి, ఎస్సైలు శ్రీశైలం, మంజుల, పద్మ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## శంకర్‌పల్లి అయ్యప్ప ఆలయంలో భక్తుల రద్దీ

**శంకర్‌పల్లి నవంబర్ 05(ప్రజాస్వరం):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం వేకువ జాము నుండే స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. చుట్టు పక్కల గ్రామాల, జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తోపుగొండ గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అయ్యప్ప మాలదారులకు, భక్తులకు, అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




## చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో భక్తుల కిటకిట

**శంకర్‌పల్లి నవంబర్ 05(ప్రజాస్వరం):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు డి కృష్ణారెడ్డి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## శివయ్య నామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**వలిగొండ,నవంబర్ 5(ప్రజాస్వరం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని సంగెం గ్రామం వద్ద ఉన్న భీమ లింగేశ్వర దేవస్థానం లో శివయ్యను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల భక్తులు బుధవారం శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు ఉదయం లేవగానే స్థానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లారు కార్తీక పౌర్ణమి సందర్భంగా అర్చకులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సాయంత్రం ఆరుబయట దీపాలు వెలిగిస్తారు అత్యంత పవిత్రమైన రోజున నియమ నిష్టతో ఉపవాసాలు ఉండి నోములు సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తారు .సంగెం గ్రామంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మాజీ సర్పంచి మాజీ ఉపసర్పంచ్ భక్తులు పాల్గొనడం జరిగిందిమండల మొత్తం శివయ్య నామస్మరణతో మారుమోగింది.



## కార్తిక మాసం దీపారాధన

**మక్తల్,నవంబర్ 5(ప్రజాస్వరం):** ఓం నమశ్శివాయ మూలమల్ల గ్రామ ప్రజలు శివనామ స్మరణలో కార్తీక మాసం దీపారాధనలో పాల్గొన్న భక్తులు ప్రతి ఒక్కరు దీపారాధన చేయాలని మనసులో కోరికలు తీరుతాయని ఆ శివయ్య కోరికలు నెరవేరుస్తాడని మనసు పూర్తిగా నమ్మిన ప్రతి ఒక్కరికి అండదండ ఉంటాడని ఆ ఊరి భక్తులు ప్రతి ఒక్కరి నమ్మకం ప్రతి సంవత్సరం లాగే కార్తీకమాసం పూజలు నిర్వహిస్తూ దీనికి భజన బృందాలు కోలాటాలు బొడ్డెమ్మలు ప్రతి ఒక్కరూ ఆరాధనతో భగవంతుని వేడుకుంటున్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులు ప్రతి ఒక్కరు శివయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం.



## మిషన్ భగీరథ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- **సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్**

**చేవెళ్ల నవంబర్ 05(ప్రజాస్వరం):** మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో షాబాద్ బిపిటి వద్ద విధులు బహిష్కరించి రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లి దేవేందర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు ఎన్సిసి యాజమాన్యం రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కార్మికులు 2018 నుంచి విధులు నిర్వహిస్తున్నారని అప్పటినుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా వేతనాలు పెంచలేరని, ఈఎస్ఐ, పిఎఫ్ ఎంత కట్ అవుతుందో తెలియని అయోమయంలో ఉన్నారని వారాంతపు సెలవులు అమలు చేయడం లేదని అన్నారు కార్మికులతో 12:00 గంటలు పని చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు వెంటనే మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ ఉన్నతాధికారులు వేతనాలు చెల్లించకుండా వేధిస్తున్న ఎన్సిసి యాజమాన్యంపై చర్యలు తీసుకొని మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇప్పించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విధులు బహిష్కరించి నిరవధికంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ మిషన్ భగీరథ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం

**ఖమ్మం,నవంబర్ 5 (ప్రజాస్వరం):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సుపరిపాలనను కోల్పోవడాన్ని ప్రజలుజీర్ణించుకోలేకపోతున్నారని, తిరిగి ఆయన రావాలని ఆకాంక్షిస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ 23 నెలల పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకుంటున్నారని,కార్మికులు,కర్షకులు,ఉద్యోగులు,విద్యార్థులు, యువత, మహిళలు, మైనారిటీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రస్తుతం అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎంపీ రవిచంద్ర యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మీనరసింహ నగర్,ప్రగతినగర్ తదితర చోట్ల పలు అపార్ట్ మెంట్లు తిరిగి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి విజయ దుందుభి మోగించడం ఖాయమని ధీమాగా చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. రాష్ట్రంతో పాటు హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప, ప్రస్తుతం ఎటువంటి పనులు కనిపించడం లేదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో కట్టుడు జరిగితే, కాంగ్రెస్ సర్కార్ లో బుల్డోజర్ కూల్చుడు మాత్రమే మనకు ప్రతి నిత్యం కనిపిస్తున్నదన్నారు.మునిసిపల్ మంత్రిగా కేటీఆర్ ఏం చేశారని అడిగే కనీస హక్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కే.టీ.రామారావుదేనని ఎంపీ రవిచంద్ర వివరించారు.రాష్ట్రంలో అశాంతి.రాజ్యమేలుతున్నదని,నిన్న గాక మొన్న మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని కాంగ్రెస్ గుండాలు తగులబెట్టారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రౌడీలు యధేచ్ఛగా తిరుగుతూ దాడులకు తెగబడుతున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా హుందాగా వ్యవహరించకుండా బజారు రౌడీ మాదిరిగా బెదిరింపులకు దిగుతుండడం శోచనీయమన్నారు.తమ పార్టీకి ఓటేయ్యకుంటే సన్నబియ్యం, పింఛన్లతో పాటుగా అభివృద్ధి ఆగుతుందని ఆయన అనడం హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్రంలో అసలు అభివృద్ధి అనే మాటే వినపడడం లేదని,కనిపిస్తలేదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.స్వర్గీయ గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని, ప్రచారం సందర్భంగా ప్రజలు తమను.స్వాగతిస్తున్నారని,ఆదరిస్తున్నారన్నారు.ఈ ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి సునీత గెల్వడం తథ్యమని, భారీ మెజార్టీ కోసం మాత్రమే తమ ప్రచారం కొనసాగుతున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు.జూబ్లీహిల్స్ లోనే కాకుండా స్థానిక సంస్థలు ,జీహేచ్ఎంసీ,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ విజయం సాధించడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు మరోసారి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్,కూసం శ్రీనివాసులు,హరిసింగ్ నాయక్,గొల్ల నర్సింగరావు యాదవ్,షబ్బీర్,ఫయీమ్,కైసర్,చిన్న యాదవ్,గుండ్లపల్లి శేషగిరిరావు,రోళ్ల రమేష్, వాసాల వెంకటేష్,కోట్ల వినోద్,పవన్ రెడ్డి,మంజుల తదితరులు ఉన్నారు.





## సత్యనారాయణ కాలనీలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**నాగారం,నవంబర్ 5(ప్రజాస్వరం):** సత్యనారాయణ కాలనీ శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి,దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ చైర్మన్ అన్నం రాజు శ్రీనివాస్,అన్నం రాజు సురేష్,సలహాదారులు వెంకటరత్నం,చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందాడి శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ విజయం ఖాయం

- **ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 5(ప్రజాస్వరం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయమని ఏఐపిసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వెంగళరావు నగర్ లో ఆయన నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఓటర్లకు అవగాహన కల్పించారు. స్థానికుడైన నవీన్ యాదవ్ కు ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సందీప్ శశాంక్ నితిజ్ఞ కవిత విక్టోరియా సయ్యద్ రఫీ శ్రీకాంత్ భరత్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి చౌదరి గౌడ్ నాగార్జున బాబా ఎన్ ఎస్ యు ఐ వనపర్తి మండల అధ్యక్షులు ఎత్తం చరణ్ రాజ్ పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు విగ్నేష్ సాయి నికేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
06.11.2025
గురువారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com


# రాజప్రసాదానికి కొత్త ఊపు

- **నిధుల మంజూరుపై అఖిలపక్ష ఐక్యవేదిక హర్షం**

**వనపర్తి,నవంబర్ 5(ప్రజాస్వరం):** వనపర్తి చారిత్రక రాజప్రసాదం పునరుద్ధరణకు ప్రభుత్వం మరోసారి చెల్లాచెదరైన ఆశలకు జీవం పోసింది.తాజాగా రూ.13.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తూడిమేగారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అతని బృందం పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి నిధుల మంజూరు పై మాట్లాడారు. ''రాజప్రసాదానికి ఇప్పటివరకు మూడు జీవోలు వచ్చాయి. మొదటిసారి రూ.22.5 కోట్లు మంజూరయ్యాయి. అందులో రూ.8.5 కోట్లకు టెండర్లు కూడా జరిగాయి. కానీ ప్రభుత్వం మారగానే అన్ని పనులు ఆగిపోయాయి. ఇప్పుడు వచ్చిన రూ.13.5 కోట్ల మంజూరు మళ్లీ ఆశ కలిగిస్తోంది'' అన్నారు. ''మూడు సంవత్సరాలుగా రాజప్రసాదం దెబ్బతింటుండగా, ఐదు సంవత్సరాలుగా మా వేదిక నిరంతరం కృషి చేస్తోంది. అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, మాజీ మంత్రుల కృషితో జీవోలు వెలువడ్డా పనులు మొదలుకాలేదు. ఈసారి మాత్రం ఆలస్యం చేయకండి, వెంటనే ప్రారంభించండి'' అని ఎమ్మెల్యే, కలెక్టర్‌లను ఆయన కోరారు. ''వనపర్తి పాలిటెక్నిక్‌గా మారిన రాజప్రసాదం జిల్లా గౌరవం. విద్యార్థులు హాస్టల్, వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా వచ్చిన నిధులతో భవనం పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలి'' అని సూచించారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్,గౌనికాడి యాదయ్య,బొడ్డుపల్లి సతీష్, రామస్వామి,నాగరాజు,లక్ష్మణ్, శ్రీనివాసులు,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద చిన్నారులకు రూ. 10,000 ఆర్థిక సాయం

- **కుటుంబ సభ్యులను పరామర్శించిన వాసుపల్లి**

**విశాఖపట్నం, నవంబర్5(ప్రజాస్వరం):** అగ్ని ప్రమాదంలో గాయపడిన ఇద్దరు చిన్నారులకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 అందజేసి మరో సారి తన దాతృత్వం చాటుకున్నారు. 30వ వార్డు రెల్లి వీధి పిల్ల అప్పయ్య ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగి పిల్లా నక్షత్రలహరి, పిల్లా ధనుష్ అనే ఇద్దరు చిన్నారులు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారు. వార్డ్ అధ్యక్షులు దశమంతుల మాణిక్యాలరావు & వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు వేణు ద్వారా విషయం తెలుసుకున్న పేదల పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి చిన్నారులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి ధైర్యం నింపారు. పిల్లలు తొందరగా కోలుకొని చిరునవ్వుతో మళ్ళీ స్కూలుకు వెళ్లే బాగా చదువుకోవాలని వారితో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో 30వ వార్డ్ ప్రెసిడెంట్ దస్మాంతుల మాణిక్యాలరావు, స్టేట్ ఆర్టిఐ సెకరెటరీ దస్మాంతుల చిన్ని, జిల్లా ఆర్టిఐ ప్రెసిడెంట్ వడ్డాది దిలీప్,37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్,వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు వేణు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,29వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు,36వ వార్డ్ మహమ్మద్ షకిల్,సౌత్ ఆర్టిఐ ప్రెసిడెంట్ కోరాడ సురేష్, వార్డ్ నాయకులు దస్మాంతుల సంతోషి,సౌత్ sc సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,37వ వార్డ్ ఇంచార్జ్ గంగళ్ల రామరాజు,30 వార్డ్ & 36,37 వార్డ్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సేవలు అభినందనీయం!

- **ఘనంగా 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**
- **నిరుపేదలకు అన్నదానం వస్త్రదానం పంపిణీ**

**పాత పోస్ట్ ఆఫీస్,నవంబర్ 5(ప్రజాస్వరం):** ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు ఎఎన్ బీచ్ ఆసుపత్రి అధినేత, ప్రముఖ వైద్యులు, డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ కొనియాడారు.బుధవారం ఎపిడబ్ల్యూజెఎఫ్ 19వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని వన్ టౌన్ ప్రాంతంలోని వివేకానంద అనాధ.. వృద్ధుల ఆశ్రమంలో యూనియన్ నేతలు వస్త్ర దానం, అన్నదానం తదితర పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి పెద్దదైన జర్నలిస్ట్ సంఘంగా గుర్తింపు తెచ్చుకున్న ఎపిడబ్ల్యూజెఎఫ్ సభ్యులందరూ సమైక్యంగా ఉంటూ పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 19 సంవత్సరాలు నుంచి జర్నలిస్టుల సమస్యల సాధన పట్ల చిత్త శుద్ధితో పనిచేస్తూ మెజారిటీ జర్నలిస్టుల ఆదరణ పొందడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పరిధి మేరకు నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ,అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇస్తున్న విధంగా 60 సంవత్సరములు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, హెల్త్ కార్డులు ద్వారా ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని తదితర 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశామన్నారు.. అలాగే రాష్ట్ర మంత్రులకు, ప్రభుత్వ పెద్దలకు ఇప్పటికే వినతులు అందజేస్తామన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఆర్థికంగా నిలద్రొక్కు కునేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా తన తోడ్పాటును అందించాలని కోరారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పేదలకు అన్నదానం, వస్త్రదానం తదితర సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించా మన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్,పి.ఎస్.ప్రసాద్ ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్,ఎన్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నగేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్, కే. శ్రీనివాస్, ప్రతినిధులు కే.డి. చక్రధరరావు,హరి,కె.వి.శర్మ , రాజశేఖర్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు






# చేవెళ్ల ప్రమాద బాధితులను పరామర్శించిన భీమ్ భరత్

**చేవెళ్ల నవంబర్ 05(ప్రజాస్వరం):** చేవెళ్లలో సోమవారం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితులను ఆప్యాయంగా ఆదరిస్తూ, వారికి ధైర్యం చెబుతూ మాట్లాడారు. ఆ రోజు అందుబాటులో లేక తాను వెంటనే రావలేకపోయానని, అయితే బుధవారం వచ్చి బాధితులను కలసి వారి పరిస్థితిని తెలుసుకున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, క్షతగ్రస్తులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శ సందర్భంగా భీమ్ భరత్ ప్రమాద బాధితులకు పండ్లు పంచి, ఆయా కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. బస్సు ప్రమాదంపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిందని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు తమలి మానయ్య, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు సుశాంత్, మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కేబుల్ రాజు, కరణ్, గణేష్, బిక్షపతి, నిరంజన్ గౌడ్, చిలుకూరు రాజు తదితరులు పాల్గొన్నారు.





# విశాఖపట్నంలో ప్రారంభమైన అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్

- **అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి-**
- **నవంబరు 22న అలెన్ షార్ప్ పరీక్ష- 90% వరకు నగదు బహుమతులు, స్కాలర్‌షిప్‌లను గెలుచుకునేందుకు పేర్లు నమోదు**

**విశాఖపట్నం,నవంబర్ 5(ప్రజాస్వరం):** భారతదేశంలోని ఇంజనీరింగ్, వైద్య విద్య కోర్సుల ప్రవేశ పరీక్ష తయారీకి శిక్షణ ఇస్తున్న ప్రముఖ సంస్థ అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం (వైజాగ్)లో తన ఆఫ్‌లైన్ క్లాస్‌రూమ్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని ప్రకటించింది. వరుణ్ బీచ్‌లోని హోటల్ నోవోటెల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రకటన చేసింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యారంగ ప్రముఖులు హాజరయ్యారు. ఉపాధ్యక్షుడు & జోనల్ హెడ్ మహేష్ యాదవ్; అలెన్ ఆంధ్రతెలంగాణ కోఆర్డినేటర్ సీతారాం నందూరి, తమిళనాడు హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ హాజరయ్యారు. అతిథులు సంయుక్తంగా అలెన్ వైజాగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఉపాధ్యక్షుడు & జోనల్ హెడ్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ, 'ఏ కారణం చేతైనా, అలెన్ తరగతి గది కేంద్రాలను చేరుకోలేని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ తన శాఖలను నిరంతరం విస్తరిస్తూ వెళుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా అత్యంత ముఖ్యమైన, విద్యపై శ్రద్ధ చూపిస్తున్న నగరాల్లో విశాఖ ఒకటి. విజయవంతమైన కెరీర్‌లను నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్న అటువంటి కుటుంబాలకు, విద్యార్థులకు అలెన్ విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడమే మా లక్ష్యం'' అని వివరించారు. సంస్థకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ సమన్వయకర్త సీతారాం నందూరి మాట్లాడుతూ, ''అలెన్ దక్షిణ భారతదేశం అంతటా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అపారమైన నమ్మకాన్ని సంపాదించుకుంది. ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలతో, వేలాది మంది విద్యార్థులు అలెన్ (ALLEN) సహకారంతో తమ కలలను సాకారం చేసుకుంటున్నారు. ఈ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, అలెన్ (ALLEN) ఇప్పుడు వైజాగ్‌లో తన ఆఫ్‌లైన్ తరగతి గది కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. అడ్మిషన్లు ప్రారంభం కాగా, మరియు తరగతులు ఏప్రిల్ 2026 నుంచి మొదలవుతాయి. ఇప్పుడు, వైజాగ్ నుంచి విద్యార్థులు ఇంజనీరింగ్ లేదా వైద్య రంగాలలో తమ కలలను సాకారం చేసుకునేందుకు ఇతర నగరాలకు వెళ్లవలసిన అవసరం లేదు'' అని పేర్కొన్నారు. ''అలెన్ (ALLEN) ఉత్తమ అధ్యాపక బృందం వైజాగ్‌లోని విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తుందని వైజాగ్ సెంటర్ హెడ్ నితిన్ ముఖేష్ తెలిపారు. ద్వారకా నగర్ 4వ లైను శేషు అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న అలెన్ (ALLEN) అడ్మిషన్ సెంటర్‌లో అడ్మిషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. వైజాగ్‌లో, అలెన్ (ALLEN) 8 నుంచి 12 తరగతుల తో పాటు 12వ తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు JEE (మెయిన్ + అడ్వాన్స్‌డ్), NEET (UG), ఒలింపియాడ్‌లు, ఇతర ప్రీనర్చర్, కెరీర్ ఫౌండేషన్ ప్రోగ్రామ్‌ల కోసం కోర్సులను అందిస్తోంది. నవంబరు 22న నిర్వహిస్తున్న అలెన్ (ALLEN) షార్ప్ పరీక్షకు నమోదు చేసుకునే విద్యార్థులు వారి పనితీరు ఆధారంగా 90% వరకు నగదు బహుమతులు, స్కాలర్‌షిప్‌లు పొందవచ్చని సంస్థ ప్రకటించింది.




# కన్నుల పండువగా శ్రీ లింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి వారి జాతర

- **భక్తి శ్రద్ధలతో, జయ జయ ద్వానాల మధ్య రథభ్రమణం**
- **గోవింద నామస్మరణతో మార్మోగిన లింబాద్రి గుట్ట**
- **రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు**

**భీంగల్ నవంబర్ 05(ప్రజాస్వరం):** నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీంగల్ మండలంలోని లింబాద్రిగుట్టపై జరుగుతున్న కార్తీక మాస బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీవారి రథభ్రమణ కార్యక్రమాన్ని నయనానందకరంగా నంబి వంశీయులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నంబి లింబాద్రి, నంబి పార్థసారథి, నంబి విజయసారథి, నంబి వాసు దేవా చార్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి క్యూలైన్, ప్రత్యేక దర్శనం ద్వారా వేలాది భక్తులు స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి రథానికి రంగురంగుల మెరుగులు దిద్ది, పూలతో అలంకరించి, భక్తులు తెచ్చిన బంతిపూల తొట్లేలను రథానికి కట్టి అందంగా అలంకరించారు. అర్చకులు స్వామివారి రథానికి పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో బలి ప్రధానం చేసి భక్తుల జయ జయ ద్వానాల నడుమ లింబాద్రి లక్ష్మీ నృసింహా స్వామి గోవిందా... అంటూ భక్తులు రథభ్రమణం చేశారు. శ్రీ లింబాద్రి లక్ష్మీ నృసింహాస్వామి వారిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి అత్యంత మహిమగల దేవుడని, తెలంగాణ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అకాల వర్షాల వల్ల కొన్ని చెక్ డ్యాములు డ్యామేజ్ అవ్వడంతో బాల్కొండ నియోజకవర్గంలో పంట పొలాలు నీట మునిగాయన్నారు. పంట నష్టం ఇస్తామని ప్రభుత్వం ధైర్యం చెప్పడం లేదన్నారు. లింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి వారిని జాతీయ పసుపు బోర్డు అధ్యక్షులు పల్లె గంగారెడ్డి, బాల్కొండ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి దర్శించుకున్నారు. లింబాద్రిగుట్ట పైన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని లక్షలాదిమంది భక్తులు నాలుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు కాబట్టి వారికి కనీస సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు భీంగల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ బయో టాయిలెట్ల బస్సును భక్తుల సౌకర్యార్థం భీంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చిన భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. లింబాద్రిగుట్ట జాతరకు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, భీంగల్ సిఐ సత్యనారాయణ గౌడ్, ఎస్ ఐ కె సందీప్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుట్టకు వచ్చే భక్తులకు ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, ఆర్మూర్ నుండి గుట్ట వరకు 12 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999